
# హాలిడే



రావ్ & యాజి

ఆదివారం సాయంత్రం మూడు దాటింది.

కాశ్‌హోటల్‌లో కాఫీముగించి బిప్పు కోసం ఎదురు చూస్తున్నారు సుజాత, మోహన్.

"హల్లో మోహన్! ఏమిటి విశేషాలు!"

వెనక్కు తిరిగాడు మోహన్ "ఓః నువ్వా, విశేషాలేం లేవు-అయితే ఇవాళ సిట్టింగ్ ఎక్కడ?"

"జింఖానా క్లబ్. అయామ్ సారీ! యు ఆర్ బిజీ" వెళ్ళిపోయాడు అతను.

"ఓ. కె. మిమ్మల్ని అక్కడే కలుసుకుంటాను." మోహన్ అంటుండగానే బస్సు వచ్చింది, సుజాత బస్సెక్కి లేడీస్ సీట్లో కూర్చోబోతుండగా 'ముందు కూర్చుందాం' అన్నాడు గాని, మళ్ళీ నీవక్కడే కూర్చో మా ఫ్రెండున్నాడు. అతనితో మాట్లాడాలి అన్నాడు మోహన్.

"రఘూ నేను మీ పార్టీకి రానురా. దోమల్ గుడాలో ఒకళ్ళింటికి వెడుతున్నాం: నా కోసం ఎదురు చూడద్దు"

"మన ప్రోగ్రాం మారిందిరా 5గంటలకి డాన్స్ రో"

"అలాగా"

"ని పెళ్ళయినప్పట్నుంచి ఎప్పుడూ ఎంగేజిమెంట్సే నీకు, ఇక భార్యతో తప్ప మాతో తిరగవన్నమాట"

"అదే కాదురా సుజాత స్నేహితురాలట. వెళ్ళక తప్పదు.

"సరే సాయంత్రం రా మరి" అన్నాడు రఘు

"వస్తాలే" అంటూ లేచాడు మోహన్. దోమల్‌గుడాలో దిగిపోయారిద్దరూ

అడ్రసు చూసింది సుజాత. "ఇదే ఇల్లు" అన్నాడు మోహన్.

కొత్తగా కట్టిన మేడ గేటుముందు 'శ్రీ ఆర్ కె రావు' అనే బోర్డు లోపల పూలచెట్లు. మధ్య ఫౌంటేన్. పోర్టికో నుంచి లోపలికి వెళ్ళి కాలింగ్‌బెల్ నొక్కింది సుజాత.

నౌకరు తలుపు తెరిచాడు.

'రాధాదేవి ఉందా!' అడిగిందిసుజాత

రాధ చిరునవ్వుతో ఎదురు రావడం చూసి లోపలకు వెళ్ళారు మోహన్, సుజాత.

"ఎంతసేపు ఎదురుచూడాలి నీకోసం?" అంది రాధ.

"వస్తేగా....మా వారు....చూడ లేదన్నావుగా"

రాధ నమస్కరించింది.

మోహన్ చిరునవ్వుతో ప్రతి నమస్కారం చేశాడు.

అందరూ సోఫాల్లో కూర్చున్నారు.

అన్ని వస్తువులూ అందంగా అమర్చబడి వున్నాయి. గది మధ్యలో మూడు సోఫాలు, మధ్య టీపాయ్ ఒక మూల రేడియో. మరోమూల టేబులు మీద ఫోను ప్రక్కన పుస్తకాల బీరువా. సీలింగ్‌ఫాను. ఒకమూల ఎయిర్‌కూలరు, గోడలకు క్రీపర్లు. వాటిని అనుకొని లెటు.

కిటికీలోంచి బయటకు చూ గులాబి, మల్లె, సంపెంగ, సన్నజాజి, నైట్‌క్వీన్‌లు రకరకాల పూల సౌరభాలు గుబాళిస్తున్నాయి.

నలు వైపులా రాధ రావుల ఫొటోలు. బొమ్మల క్యాలెండర్లు. 'కుక్' అందించిన కాఫీ త్రాగారు రాధ యిల్లంతా చూపించింది పుల్‌సూటులో రాధ భర్త రావు అప్పుడే వచ్చాడు.

సుజాత, మోహన్‌లను రావుకు పరిచయం చేసింది రాధ. సుజాత నమస్కరించింది.

'గ్లాడ్ టు సీ యూ' అంటూ కరచాలనం చేశాడు మోహన్.

"మీరు ఎక్కడ పనిచేస్తుంటారు? రావు అడిగాడు.

"ఏ. జీ. ఆఫీసు."

"ఐ. సీ. మా ఆఫీసు కెదురుగానే మిమ్మల్నెప్పుడూ చూడలేదే?"

"రాబర్ట్ సన్ కంపెనీయేగా"

"అవునవును" అన్నాడు రావు.

రాధ, సుజాత కిబుర్లలోకి దిగారు.

"రండి మనమటుపోదాం" అంటూ మోహన్ను తీసికెళ్ళాడు రావు.

రాధ భర్తకు తిరికితక్కువట ప్రయాణాల మూలాన. మాటల సందర్భంలో మోహన్ బి. య్యే బందరులో చదివాడని చెప్పింది సుజాత.

అలాగా? ఇప్పుడు అర్థమైంది" అంది రాధ.

"ఏమిటి"

"ఎక్కడో చూశాను అవును కమలా మోహన్ అనేవాళ్ళు"

కమల!........?

మీ వారు కమలను ప్రేమించారు?

ఎప్పుడు చెప్పలేదే.

వాళ్ళ ప్రేమాయణాలు మనకు చెబుతారా? చెప్పినా కథల్లే చెబుతారు,

మోహన్, రావు తిరిగి వచ్చారు.

"రాధా! రండి కార్డ్స్ ఆడుకుందాం" పిలిచాడు రావ్.

'కుక్' వచ్చి భోజనం రెడీ వరకూ ఆడారు నలుగురూ.

మోహన్ స్నేహితుల మాటా మర్చిపోయాడు.

ఎంబసీలో ఇంగ్లీషు పిక్చరు చూచారు నలుగురూ.

రాధ, సుజాతలను తన యింటివద్ద వదలి, రావ్ మోహన్ని తీసుకుని మళ్ళీ కారులో వెళ్ళాడు.

ఇద్దరూ తూలుతూ తిరిగి వచ్చారు యింటికి.

రావ్ ఈ ప్రపంచంలో లేడు. గదిలోకి వెళ్ళి పడుకున్నాడు.

మోహన్ సోఫాలో విరుచుకుపడ్డాడు.

"వారే అనుకున్నాను. మీ వారికీ ఉందన్నమాట దురలవాటు" అంది సుజాతతో.


"నేనెప్పుడూ చూడలేదు."

"ఇవాళ చూశావుగా"

"కంపెనీకోసం తాగారేమో"

"అలవాటున్న వాళ్ళు కంపెనీ కోసం తాగుతారు నిజమే. కాని అలవాటు లేని వాళ్ళు కంపెనీ కోసమైనా ఎరె త్రాగరు. మా వారికి తాగుడుపిచ్చి మరీ ఎక్కువ, కనీసం మోహన్ నైనా తాగకుండా చూడు వారికీతం తాగుడుకే చాలటం లేదు. నువ్వన్నా సుఖపడవే.

"ఎవరి అలవాట్లువాళ్ళవి. మనం చెబితే వింటారా? ఇక మేం వెళ్ళొస్తాం" అంది సుజాత.




రాధ డ్రైవర్ని పిలిచింది. సుజాత మోహన్ని చెయ్యి పట్టుకొని కార్లో కూర్చోబెట్టింది,

"వీలయినప్పుడు వస్తూ వుండవే. ఒంటరిదాన్ని. ఏమీ తోచదు" కారు కదలబోతుండగా అంది రాధ.

"మా యింటికిరావే" అంది సుజాత, రమ్మని అనలేదనుకుంటుందని.

నీతి నియమాల్ని గురించి, మంచితనాన్ని గురించి లెక్చర్లుదంచే మోహన్ ఆత్మపరీక్ష చేసుకున్నాడా? నీకు స్వాతంత్ర్యమిచ్చానని నాలుగు గోడలమధ్య బంధించి ఇదంతా నువ్వు తిరిగే చోటని, నువ్వు స్వేచ్ఛగా ఉండవచ్చని అంటూ, గోంపటల బాగోతం నడుపుతున్నాడు మోహన్ నువ్వే అందమైన అప్సరసవని. నువ్వే నాకు ఆరాధ్య దేవతవని, నిన్నే గాఢంగా ప్రేమిస్తున్నాననేవాడు. మరో ఆడదాన్ని ఎరగనట్లు మాట్లాడేవాడు. పైకి తియ్యటి మాటలు, చేసేవి చెటుపనులు—అనుకుంటూంటే లోలోపల ఏదోబాధ రగిలి రవ్వలు పైకి రావడం మొదలుపెట్టినయి సుజాత మనస్సులో.

కారు ఆగింది. డ్రైవరు తలుపు తెరి

తాను మోహన్ను ఇంట్లోకి తీసికెళ్ళింది. అతన్ని మంచంమీద పడుకో బెట్టింది. తనకు నిద్ర పట్టటంలేదు.

"సుజా! మంచినీళ్ళు" మత్తు తగ్గిన మోహన్ అడిగాడు

మంచినీళ్ళు తెచ్చియిచ్చింది సుజాత.

"ఎప్పుడువచ్చాం? ఎలావచ్చాం" అడిగాడు మోహన్ మంచినీళ్ళు తాగి-

"కారుమీద" ఈ లోకంలోకి వచ్చారా"

"ఏ లోకానికి వెళ్ళాం?"

"మధురలోకానికి.... మత్తులోకానికి అక్కడున్నది మీ స్వప్నసుందరి లిల్లీ లోకానికి. పాపం యింకా తేరుకున్నారో లేదో?"

"లిల్లీ వరు?" అడిగాడు మోహన్ ఏమీ ఎరగనట్లు.

"మీ నోటితో మీరన్న మాటలు అప్పుడే మర్చిపోయారా ఇంకా దాపరికం ఎందుకు" అడిగింది కోపంగా సుజాత.

"నేనేవిషయమైనా దాచానా సుజా నీ దగ్గర?"

"లిల్లీ అయామ్‌సారీ- వేరే ఎంగేజిమెంటుంది రాలేకపోయాను. ఏమీ అనుకోకు. రేపు ఆఫీసునుంచి నేరుగా వెళ్ళిపోదాం-అని ఏమేమో కలవరించారుగా. ఎవరా లిల్లీ?-రోజు ఆలస్యంగా వస్తున్నారు ఆమె కారణంగానేగా?" అంది ఉడికిపోతూ.


Phone ; 73238

**RAJ AGENCIES**

*Authorised Main Dealers For*

***Crompton Greaves Limited &***

***G E C Osram or Mazda***

*LAMPS & TUBES*

**CONVENT STREET,**

**VIJAYAWADA-1**

"అబ్బో రాణీగారికి కోపం వచ్చిందే" ఇప్పుడెందుకవన్నీ – నిద్ర వస్తోంది రేపు తాపీగా చెబుతాగా అసలు సంగతేమిటో దగరకు లాక్కుంటూ అన్నాడు మోహన్

"కథలల్లి చెప్పడానికా. పీ ల్లేను. ఆ లిల్లీ ఎవరో చెప్పాల్సిందే యిప్పుడు" దూరంగా జరుగుతూ అంది సుజాత

"నీకు కోపం రావలసినంతగా కొంప మునగలేదు సుజా. లిల్లి మా ఆఫీసులో టైపిష్టు నల భైఏళ్ళ ఆంగ్లోయిండియన్ ముత్తయిదువ. ఆమెను నీకు పరిచయం చేద్దామనుకున్నాను కూడ. ఇవాళ మనం రావుయింటికి వెళ్ళాంగదా, వచ్చే ఆదివారం ఆమెయింటికి వెళ్దాం" అన్నాడు మోహన్ ఏమీ లేనట్లుగా.

"అంతమాత్రానికే కలవరించాలా!

"ఆవిడ చాల మంచిది 'మై డియర్ సన్ [illegible] [illegible] ప్రేమగా [illegible] స్తుం టుంది మరి!

"సరేగానీ ఎన్నాళ్ళనుంచీ తాగుడు?"

"అబ్బో! రావు [illegible]బలవంతం చేశాడు. నువ్వు తాగకపోతే నామీద ఒట్టు అన్నాడు తాగుండవని కంపెనీకి తాగాను, అంతే"

"రాధ అన్నట్లుగా మీరు మాటలకు మాటలల్లి చెబుతున్నారు. అయితే మీ కమలను గురించి ఏం చెబుతారు,

"కమలా?"

"మరే! కమల, మీ ప్రేయసి, ప్రేమ దేవత ఇంకా గుర్తురాలేదా?"

సుజా! చిన్నతనంలో ఏవో చిలిపి చేష్టలు చేస్తాం. ఉడుకు రక్తంలో ఉద్రేకం ఎక్కువ. స్నేహితులతో తిరిగే ఉప్పుడు ఎవరు కొంటెపని చేసినా మాట అందరికీ వస్తుంది. కమలకోసం చాలా మంది అర్రులు చాచేవాళ్ళు కమలను అందరికన్నా ఎక్కువగా నేనే ప్రేమించాను. కాని ఏం లాభం? ఆమె ఒప్పుకో లేదు. అసలు అందమైన అమ్మాయిల్ని ప్రేమించడం కాలేజీ జీవితంలో యూనివర్శిటీ వారు వ్రాయని సిలబస్. ఇంతెందుకు నువ్వు చదువుకునే రోజుల్లో నీ అందం చూసి, నిన్ను ప్రేమించిన వాళ్ళు లేరంటావా? అవన్నీ నేనడిగానా? నీలాగా ఆరా తీశానా? ఏదో ఈ సంసార సాగరంలో మునిగినవాడికి అవన్నీ కలలు–తీయని కలలు. ఆ రోజులు వస్తాయా మళ్ళా..... ఉపన్యసించాడు మోహన్.

సుజాతకు కాలేజీ రోజులు గుర్తుకు వచ్చాయి. తనకోసం తహతహలాడిన వాళ్ళంతా వొకసారి కళ్ళముందుకు వచ్చారు, తనలో తాను నవ్వుకుంది, అప్పుడో తాను కూడా ఆ మహేశ్‌తో మాట్లాడాలనుకునేది అవకాశం దొరికితే,

"సుజాత కొంచెం చల్లబడినట్లుగా గ్రహించాడు మోహన్.

"మరి మీరు రాధవంక అదేపనిగా చూస్తుంటే నాకెలా ఉంటుంది మీరే చెప్పండి, అడిగింది తన్ను మోహన్ దగ్గిరికి లాక్కుంటుంటే,

ఇది మోహన్ ఊహించని ప్రశ్న, అయితేనేం? ఎలాంటి ప్రశ్నకైనా జవాబు చెప్పడంలో ఆరితేరినవాడు.

"రాధ నీకు చెప్పిందా?"

ఆమె చెప్పాలా? నేను కళ్ళతో చూస్తేనూ"

ఫక్కున నవ్వాడు మోహన్ "సుజా నీకు మంచి అనుమానమే వచ్చింది, నిజంగా అది రాదగిన అనుమానం. ఎంత చదివినా, సొసైటీలో ఎంత తిరిగినా, భార్యకి భర్తమీద అనుమానమే. నేను చూసింది రాధను కాదు సుజా! రాధమెళ్ళో తళతళా మెరిసిపోయే నెక్లెస్. నిన్ననాకు వచ్చిన ఏరియర్స్ అయిదువందలతోనూ నీకలాంటి నెక్లెస్ చేస్తే ఎలా వుంటుందీ అనిపించింది. ఎంత అపోహ పడ్డావ్?" అన్నాడు మోహన్ ఆమె బుగ్గమీద చిటికె వేస్తూ.

"అరె నాకు చెప్పలేదే! అయిదు వందలు వచ్చాయా?" మురిసిపోయింది సుజాత.

పాంటు జేబులో నుంచి అయిదు వందలు ఆమెకిచ్చి దాచమన్నాడు.

"మిమ్మల్ని అపార్థం చేసుకున్నాను క్షమించరూ" అంది అతనిలో లీనమౌతూ సుజాత


Grams : Land-Lords
Office : 74746
Resi : 77630
70523

## Sri Kanaka Durga

## Fertilisers Corporation,

WHOLE-SALE & RETAIL DEALERS,

Door No. 12-6-5 Tarapet, Vijayawada-1